ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 22 సంచిక : 7 మార్చి 2017

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 24

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 12/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

12-01-2017
జిన్నూరు

12-12-2016
జిన్నూరు

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 12-01-2017, జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

భారతదేశంలో జన్మించినటువంటి ఎందరో మహానుభావులు అందరికీ నా వందనములు. ఇవాళ భగవాన్‌జయంతి, స్వామి వివేకానందజయంతి. ఇంగ్లీషు తారీఖుల ప్రకారం ఈ రోజు వివేకానందజయంతి, తిథి నక్షత్రం ప్రకారం ఈ రోజు భగవాన్ జయంతి వచ్చింది. ఇంగ్లీషు తారీఖు ప్రకారం అయితే భగవాన్ జయంతి డిసెంబరు 30వ తేదీన చేస్తారు. స్వామీజీకి మనం చాలా ఋణపడి ఉన్నాము. నేను నిన్నో మొన్నో హిందూలో స్వామీజీ గురించి ఒక ఆర్టికల్ చదివాను. స్వామీజీ షికాగోలో పెద్ద ఆరేటర్ అయిపోయాడు. అది భగవంతుడి గిఫ్టు. పద్మపాదుడు శంకరుడు, స్వామీజీ రామకృష్ణుడు అలాగే గణపతిశాస్త్రి భగవాన్ వీరిది లవ్ ఎట్ ఫస్ట్ సైట్. అది ఆత్మానుబంధం. మానసిక అనుబంధాలు నిలబడవు. నరేంద్రుడు మానవజాతిని విపరీతంగా ప్రేమించాడు. అది హద్దులులేని ప్రేమ. కనిపిస్తున్న మనుషులమీదే నీకు ప్రేమ లేనప్పడు, కనిపించని దేవుడి మీద నీకు ప్రేమ ఉంది అని అంటే ఎవరు నమ్ముతారు అని స్వామీజీ అన్నారు. స్వామీజీ వచ్చిన పని ఏమిటి అంటే నిద్రపోతున్న భారతదేశాన్ని మేల్కొలపటానికి ఆయన వచ్చాడు. ఆయన దేశం గురించే ఎక్కువగా మాట్లాడాడు. ఆయన అమెరికాలో ఉన్నా, యూరప్‌లో ఉన్నా భారతదేశం జ్ఞాపకం వచ్చేది. ఆయనకు దేశం అంటే ఎంత ఇష్టం అంటే అక్కడి ప్రజలు బాగున్నారు, అన్ని పరిస్థితులు బాగున్నాయి కాని మన దేశాన్ని పేదరికం వెంటాడుతోంది అని ఏడ్చిన రోజులు ఉన్నాయి. ది సోయిల్ ఆఫ్ ఇండియా ఈజ్ మై

హెయ్యెస్ట్ హెవెన్. నాకు స్వర్గభూమి అంటూ ఏదయినా ఉంటే అది ఇండియా యొక్క సోయిల్లే. మన ప్రధానమంత్రి మోదీ కూడా ఆయననే ఆదర్శంగా పెట్టుకొన్నాడు. ఆయన టేబుల్‌మీద వివేకానంద పఠం ఉంటుంది. వాళ్లకు దేశమే ముఖ్యం గాని స్వార్థం తెలియదు. స్వామీజీ విదేశాలలో ఉన్న మిషనరీస్ చూసి అవి ప్రజలకోసం ఎలా పనిచేస్తున్నాయో అలా పని చేయటం కోసం రామకృష్ణమిషన్ స్థాపించాడు. అంటే ప్రజలకు ఉపయోగపడే పనులు చెయ్యాలి. వర్క్ హేజ్ లిఫ్టెడ్ మి, వర్క్ హేజ్ ప్యూరిఫైడ్ మి అంటే మనం చేసే పనులు ద్వారా మనం పవిత్రులం అవ్వాలి, భౌతికంగా ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోనికి రావాలి. వివేకానంద ప్రసంగాలలో ఎక్కువగా దేశం గురించే మాట్లాడాడు. వివేకానంద తన మిత్రులకు వ్రాసిన లెటర్స్‌లో ఏముంది అంటే అమెరికా ఎలా అభివృద్ధి అయ్యింది, యూరప్ ఎలా అభివృద్ధి అయ్యింది అంటే గీతలో చెప్పిన సెల్ఫ్‌లెస్‌వర్క్‌ను వాళ్లు ఆచరిస్తున్నారు, మనం ఆచరించటం లేదు. మనంకూడా ఆచరించి అలా అభివృద్ధిలోనికి రావాలి అని తోటి సన్యాసులకు, స్నేహితులకు లెటర్స్ వ్రాసాడు. ఆ లెటర్స్‌లో దేశం గురించే ఎక్కువగా వ్రాసాడు. ఈ రోజున ఆయన జయంతి కాబట్టి ఆయనను ఒకసారి స్మరించుకొంటున్నాము. మనం ఆయనకు ఋణపడి ఉన్నాము. ఆయన చెప్పిన సందేశం మన హృదయాలలో, భారతదేశం హృదయంలో నిలబడి ఉంది. ఈ రోజున ఇంతమంది దేశభక్తులు తయారయ్యారు అంటే ఇండైరెక్ట్‌గా స్వామిజీ దేశానికి ఇచ్చిన బలం. మహాత్మాగాంధీ ఏమన్నారంటే నాకు చిన్నప్పటి నుండి ఎంతో కొంత దేశభక్తి ఉందికానీ స్వామీజీ ప్రసంగాలు చదివాక నాకు ఉన్న దేశభక్తి ఒకేసారి వెయ్యిరెట్లు పెరిగిపోయింది అన్నారు. ఇది ఒక సామాన్య మానవుడు చెప్పిన మాటకాదు, మన జాతిపిత చెప్పాడు. నరేంద్రుడికి వివాహం కాలేదు. నరేంద్రుడికి సంబంధాలు వచ్చినప్పడు వీడికి పెళ్లి అవ్వదు అని రామకృష్ణుడు చెప్పేవాడు. ఎందుచేతనంటే వాడు ఈ భూమిమీదకు వచ్చిన పనివేరు. వాడికి ధనం అక్కరలేదు, భార్య అక్కరలేదు, భూమి అక్కరలేదు. వాడికి మూడూ అవసరం లేదు ఈ మూడింటికోసం వాడు ఈ భూమిమీదకు రాలేదు, నాకు సహాయం చేయటానికి నేను రమ్మంటే వచ్చాడు. మరి వాడికి సంబంధాలు వస్తున్నాయి అనేవారు. అసలు ఈ భూమి మీద వాడికి భార్య పుట్టలేదు, ఇంక ఎవరిని పెళ్లి చేసుకొంటాడు. రామకృష్ణుడికి పదహారు మంది శిష్యులు చేసిన సేవ అద్వితీయం, అపూర్వం, ఉదాత్తం. అప్పడు సామీజీ ఇంకా చదువుకొంటున్నాడు. ఆయన చదువు ఏదో చదువుకొని రామకృష్ణుడి దగ్గర ఉండేవాడు. ఒకసారి రామకృష్ణుడు నరేన్‌తో ఏమన్నాడంటే నా శరీరం ఇంక ఎంతోకాలం నిలబడదు. నరేన్ నువ్వు ఈ ప్రపంచం అంతా తిరిగి బోధిస్తావు అని చెప్పాడు. ప్రపంచం అంతా తిరిగి టీచ్ చేసే అంత శక్తి నాకు

లేదు, నేను అంత డిజర్వు కాలేదు అన్నాడు నరేన్. నువ్వు డిజర్వు అవునా కాదా అని కాదు. ఒకవేళ నీకు యిష్టం లేకపోతే మానెయ్యి. నీ నరాలు, ఎముకలు ప్రపంచం అంతా తిరిగి టీచ్ చేసి వస్తాయి. అది విధి. ఈ దేహం ఎందుకు వచ్చిందో ఆ పని ఈ దేహం ద్వారా జరిగిపోతుంది. జ్ఞానికి అజ్ఞానికి తేడా ఉంది. అజ్ఞాని నేను చేస్తున్నాను అనుకొంటాడు. ప్రతీదానికి ముందు నేను వస్తుంది. నేను అది సాధించాను, నేను ఇది సాధించాను, నేను అక్కడ రేవు కట్టించాను, నేను ఇక్కడ నుయ్యి తవ్వించాను అంటాడు. జ్ఞాని అలా కాదు. జ్ఞాని ద్వారా పని జరుగుతుంది. అంటే ఆయన నేనుగా చేయడు, తానుగా చేస్తాడు. జ్ఞానియొక్క శరీరాన్ని ఈశ్వరుడు స్వాధీనం చేసుకొంటాడు, వాడి ద్వారా జరగవలసిన పని ఏదో జరుగుతూ ఉంటుంది. అక్కడ దేహగతమైననేను ఉండదు.

స్వామీజీ చాలా తక్కువ కాలం జీవించాడు. స్వామీజీ దేశానికి భావనాబలం ఇచ్చాడు. అనేక మంది దేశభక్తులను తయారుచేసాడు. రేపు శరీరం విడిచిపెడతాడు అనగా ముందురోజు సాయంత్రం స్వామీజీ ఆయన సోదరశిష్యుడు ప్రేమానందతో వాకింగ్‌కు వెళ్ళాడు. అప్పుడు స్వామీజీ ఏమయ్యా ప్రేమానందా, స్వామీజీ ఈ భూమిమీదకు వచ్చి ఏమి చేసాడు అని అడిగాడు. ప్రేమానంద ఏమీ మాట్లాడలేదు. స్వామీజీ ఏమి చేసాడో నీకు ఎలా తెలుస్తుంది, స్వామీజీ ఏమి చేసాడో ఇంకో స్వామీజీకి కాని తెలియదు అన్నాడు. అంటే ఒక అజ్ఞాని ఎప్పుడూ జ్ఞానిని అర్థం చేసుకోలేడు. ఒకవేళ అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేసినా వీడి అజ్ఞానాన్ని తీసుకొని వెళ్ళి వాడి జ్ఞానం మీద ఆరోపిస్తాడు. మద్రాసు మఠస్థాపకుడు రామకృష్ణానందను స్వామీజీ శశి అని పిలిచేవారు. ఇక్కడ ఒక మాట బాగా వినండి. స్వామీజీ రాత్రి శరీరం విడిచి పెట్టారు. అప్పుడు స్వామీజీ శశీ నేను వెళ్ళిపోతున్నాను. ఎలా వెళ్ళిపోతున్నానంటే మనిషి ఉమ్మి వేస్తాడు. ఆ ఉమ్ము వాడిదే అయినా ఉమ్ము ఏమయింది అని దాని గురించి ఆలోచించడు. మనిషి ఉమ్ము ఎలా వేస్తాడో అలాగ ఈ శరీరాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాను. మనిషి ఉమ్ము వేసిన తరువాత ఆ ఉమ్ము ధ్యాస వాడికి ఉండదు అలాగే ఈ శరీరధ్యాస లేకుండా దీనిని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాను శశీ అని చెప్పాడు. దేశం మీద వారి భావనాబలం ఇంకా పనిచేస్తోంది. శరీరం ఉందా లేదా అన్నది ప్రధానం కాదు. వారి మనస్సు, మాట, చేత, హృదయం ఒక్కలాగే ఉంటాయి. అందుచేత వారి శరీరం పడిపోయినా వాళ్ళ ప్రభావం మానవజాతిమీద ఉంటుంది. అది దేశానికే పరిమితం కాదు. అది దేశాలు దాటుతుంది, కొండలు దాటుతుంది, ప్రపంచం అంతా వ్యాపిస్తుంది. మీరు ఇంటి దగ్గర కూర్చోండి. మీకు మంచి తలంపులు వస్తున్నాయి

అనుకోండి, ఆ తలంపులయొక్క ప్రభావం ప్రపంచం అంతా వ్యాపిస్తుంది, తలంపుకు అంత శక్తి ఉంది. లెట్ నోబుల్ థాట్స్ కమ్ టు అజ్ ఫ్రమ్ ఎవ్రీసైడ్ అని ఋగ్వేదంలో చెప్పాడు. మనకు తలంపు వచ్చాక మాట్లాడతాము, తలంపు వచ్చాక పని చేస్తాము. అందుచేత మీకు వచ్చే తలంపుల విషయంలో బహుజాగ్రత్తగా ఉండండి. ఎటుచూసినా మాకు మంచి తలంపులు వచ్చుగాక అని దేవతలను ఆశీర్వదించమని ఋగ్వేదంలో ఒకమాట ఉంది. ఇప్పుడు స్వామీజీ శరీరం ఇక్కడ లేకపోయినా, ఆయన మాట మనకు వినబడకపోయినా, ఆయన రూపం మనకు కనబడకపోయినా ఒక్క భారతదేశం మీదే కాదు ఆయన మాటల ప్రభావం మొత్తం ప్రపంచం అంతా ఉంది ఎందుచేతనంటే అక్కడ కపటం లేదు. రామకృష్ణుడు, వివేకానందుడు అంటే నాకు ఇష్టం. వారు దేశానికి సేవ చేసారు, దేశభక్తి ఉంది, మానవజాతి వారికి ఋణపడి ఉంది. ఇవన్నీ కాదు, నా యిష్టానికి ఒకటే కారణం. వారికి అసలు మనస్సులో కపటం లేదు. నేను వారిని యిష్టపడటానికి అదే కారణం. నరేంద్రుడు శరీరం విడిచిపెట్టినప్పుడు ఆయన తల్లి ఏమందంటే నరేంద్రుడు వెళ్ళిపోయాడు అనలేదు, కొండ పడిపోయింది అంది. వాళ్ళు కేవలం దేహప్రారబ్దాన్ని అనుభవించటానికి వచ్చినవాళ్ళు కాదు, వారు కారణజన్ములు. కేంద్రప్రభుత్వం వారు వివేకానందజయంతిని యువజన దినోత్సవంగా ప్రకటించారు. దేశానికి ఆయన ఎలా ఉపయోగపడ్డాడు అనేది దేశం మర్చిపోకూడదు. గాడ్ హేజ్ క్రియేటెడ్ సమ్ సోల్స్ టు లివ్ ఫర్ అదర్స్ ఓన్లీ. నరేంద్రుడు వాళ్ళకు సొంతపనులు అంటూ ఏమీలేవు. పని అంటే దేశం కోసమే పని. హి ఈజ్ ఎ ఫ్రెండ్ ఆఫ్ ద పూర్. దేశంలో ఎక్కడా పేదరికం లేకుండా చెయ్యాలని స్వామీజీ సంకల్పం. దేశంలో ఎక్కడా పావర్టీ ఉండకూడదు. పేదరికం వల్ల దుఃఖం వస్తుంది. ఆయన సన్యాసి అయినప్పటికీ పేట్రియాట్. దేశం గురించి ఎక్కువగా ఆలోచించాడు. స్వార్థం ఎలా ఉంటుందో ఆయనకు తెలియదు. మన రాజకీయనాయకులు ఆయనను ఆదర్శంగా పెట్టుకోవాలి. స్వామీజీ షికాగో మీటింగులో మాట్లాడటానికి వెళ్ళినప్పుడు మొదట ఆయనకు కొద్దిగా భయం కలిగింది. ఇండియానుండి వచ్చిన స్వామీజీ మాట్లాడతారు అన్నప్పుడు నేను తరువాత మాట్లాడతాను అని చెప్పాడు. కొంతమంది మాట్లాడాక అడిగితే అప్పుడు కూడా అలాగే చెప్పాడు. తరువాత అడిగేటప్పుడు మీరు మాట్లాడితే ఇప్పుడు మాట్లాడండి ఇంకో అవకాశం ఇవ్వము అన్నారు. ఇంగ్లీషు సాంప్రదాయంలో ఎడ్రస్ చేసేటప్పుడు లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ అంటారు. కానీ స్వామీజీ అలా అనకుండా సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా అని ఎడ్రస్ చేసాడు. ఇది ఇండియన్ సాంప్రదాయం. ఈ మాటలు వాళ్ళ

ఎప్పడూ వినలేదు. అందరూ లేచి తప్పట్లు కొట్టేసారు, బల్లలను కొట్టేసారు. ప్రెసిడెంట్ కూడా రెండు నిమిషాలు తప్పట్లను ఆపుచేయలేకపోయాడు. అప్పడు ఆయనకు కాన్ఫిడెన్స్ వచ్చింది, మనం మాట్లాడగలం అనే ధైర్యం వచ్చింది, భయం పోయింది. ఆయన ఏమి చెప్పారంటే మనం అందరం నూతిలోని కప్పలం అన్నారు. సముద్రంలో నుండి ఒక కప్ప వచ్చి నూతిలో పడింది. ఏమిటి నువ్వు కొత్తగా కనిపిస్తున్నావు, ఎక్కడనుండి వచ్చావు అని నూతిలో ఉన్న కప్పలు దానిని అడిగాయి. సముద్రంలోనుండి వచ్చాను అని ఆ కప్ప చెప్పింది. సముద్రం అంటే ఎలా ఉంటుంది అని నూతిలోని కప్పలు దానిని అడిగాయి. అవి నూతిలో పుట్టి, అక్కడే పెరిగి, అక్కడే చనిపోతున్నాయి. నుయ్యి తప్పించి వాటికి ఏదీ తెలియదు. వీటికి ఎలా చెప్పాలో సముద్రంలోనుండి వచ్చిన కప్పకు అర్థం కావటంలేదు. అప్పడు ఒక కప్ప జానెడు లెక్క ఉరికి సముద్రం ఇంత ఉంటుందా అని అడిగింది. అంటే సముద్రం ఈ నూతికంటే చిన్నది అని దాని ఉద్దేశ్యం. మన పరిస్థితి అలాగే ఉంది అన్నారు స్వామీజీ. సత్యాన్వేషణ వదిలేసి ఎవరి ఇంటి దగ్గర వాళ్ళు కూర్చొని మామతం గొప్పది మాసిద్ధాంతం గొప్పది, మేమే గొప్పవాళ్ళము అనుకొంటున్నారు. వాళ్ళు ఎందులో గొప్పవాళ్ళు, వాళ్ళు చేసిన ఘనకార్యాలు ఏమి ఉన్నాయి. ఇదే షేక్స్పియర్ చెప్పాడు. ఈ జనం ఎటువంటి వాళ్ళు అంటే వాళ్ళు పుట్టుకతో మంచివారుగా పుట్టరు. పోనీ పుట్టినతరువాత ఏమైనా మంచిపనులు చేస్తారా అంటే అదీ చేయరు. కానీ మేము గొప్పవాళ్ళము అని మీరు అంగీకరించాలి అని మనందరి ప్రాణాలు తీస్తారు. వాళ్ళు పెద్దవాళ్ళు అని మనం అంగీకరించకపోతే ఇంక మనలను ఊరుకోరు. వారు పుట్టుకతోటే మహాత్ములు కాదు, పోనీ ఏమయినా మంచి పనులు చేసారా అంటే అదీలేదు. కాని ప్రపంచం అంతా వారిని మహాత్ములుగా అంగీకరించాలి అని పీడిస్తూ ఉంటారు. ఈ మూడోరకం మహాత్ములతోటే దేశం అంతా నిండి ఉంది అని చెప్పాడు. స్వామీజీ ఇండియాకు దేశభక్తిని నేర్పాడు, ఆత్మవిశ్వాసం నేర్పాడు. ఆయన స్ఫూర్తితో చాలామంది నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. స్వామీజీ దేశం గురించే ఆలోచించాడు, దేశంగురించి పనిచేసాడు, ఆయనకు ఈ దేశం ఋణపడి ఉంది. స్వామీజీ శరీరం ఇక్కడ లేకపోయినా, ఆయన వాణి మనకు వినబడకపోయినా, ఆయన మాటల ప్రభావం మనమీద పనిచేస్తోంది. ఆయన దేశం కోసం జన్మించాడు, దేశం కోసం జీవించాడు, దేశం కోసం ఆయన శరీరం మరణించింది.

భగవాన్‌కు, మాకు ఈ జన్మ అనుబంధం కాదు. భగవాన్‌ను నేను తీసుకోలేదు, ఆయనే నన్ను తీసుకొన్నారు. నా తెలివితేటలతో ఏమీ సంబంధంలేదు. ఆయన అనుగ్రహం

నన్ను వెంటాడుతోంది, ఇది జన్మాంతర అనుబంధం. ఇంతకుముందు జన్మలో భగవాన్‌ని నేను విరూపాక్షగుహలో చూసాను. ఆనాటి శరీరాలు మారినా అనుబంధం కంటిన్యూ అవుతోంది. శరీరాల్లో ఏముంది? శరీరాలు ఉన్నా ప్రేమించేవి ఈ శరీరాలు కాదు. శరీరానికి చావు ఉంది కానీ ఏదైతే మిమ్మల్ని అనుగ్రహిస్తోందో దానికి చావులేదు. మీకు జ్ఞానోదయం కలిగే వరకూ అది మిమ్మల్ని వెంటాడుతూనే ఉంటుంది. దేహాన్ని ప్రారబ్దానికి వదిలేయండి. ప్రారబ్దం ప్రకారం అది ఎలా నడవవలసి ఉందో అలా నడుస్తుంది. మీ కోరికతో సంబంధం లేకుండానే మీకు జరుగవలసినవి జరిగిపోతాయి. శరీరానికి చావు ఉంది కాని చావులేని వస్తువు ఒకటి మన హృదయంలో ఉంది. శరీరం, మనస్సు ఇప్పుడు నీకు ఏ విధంగా అయితే అనుభవంలో ఉన్నాయో అలాగే హృదయంలో ఉన్న సద్వస్తువు నీకు అనుభవంలోనికి రావాలి. అదే మన జీవిత గమ్యం. వేదాలు చెప్పినా, ఉపనిషత్‌లు చెప్పినా అదే. వేదాలలో చెప్పేటప్పుడు ఏదో మొదలు పెట్టి మనం తెలుసుకోవలసిన విషయం ఎక్కడో ఏదో పేజీలో చెపుతారు. అయితే ఈ తొమ్మిది పేజీలు ఎందుకు అంటే మన మైండ్ ప్రిపేర్ అవ్వటానికి అలా చెప్పారు. ఈ మధ్యకాలంలో వచ్చిన రామకృష్ణుడు, భగవాన్ చెప్పింది ప్రతీమాట గోల్డ్. ప్రతీమాటకూడా ప్యూర్‌గోల్డ్, రాగికలపని బంగారం. ఎక్కడా కన్ఫ్యూజన్ ఉండదు. వాళ్ళు చెప్పేది అంతా వాళ్ళ హృదయంలోనుండి తీసి చెప్పారు. అక్కడ పాండిత్యం లేదు. ఇది మోడరన్ టెక్నిక్ అయితే ఇది ప్రాచీనులు అంగీకరించకపోవచ్చు.

అరుణాచలం అంటే మనలో ఉన్న అంతర్భాగమే అరుణాచలేశ్వరుడు. ఈశ్వరుడు మనలో అంతర్యామిగా ఉన్నాడు. ఆయనే ప్రపంచం అంతా వ్యాపించి ఉన్నాడు. ఆయనకు రూపం లేదు, నామంలేదు. రూపరహితమైనదానిని, నామరహితమైనదానిని మనం ఉపాసన చేయలేము. అందుచేత ఉపాసన కోసం మనలో ఉన్న అంతర్యామిగా ఉన్నవాడికి ఒకరూపం పెట్టి, నామం పెట్టి గుడిలో కూర్చోబెట్టాము. మీ యిష్టదైవాన్ని స్మరించుకోవటం వలన, ఆయన రూపాన్ని ధ్యానించుకోవటం వలన మీ మనస్సుకు ఏకాగ్రత వస్తుంది. ఆత్మజ్ఞాన సముపార్జనకు ఏకాగ్రత, పవిత్రత ఈ రెండూ ముఖ్యం. ఏకాగ్రత లేకుండా మనం ఏదీ సాధించలేము. ఒకసారి మధురైలో స్వామీజీ మాట్లాడుతూ ఉండగా ఎవరో ప్రక్కనుండి గాలిలోకి తుపాకులు పేల్చారు. స్వామీజీ ముఖం కూడా అటు తిప్పలేదు. వారికి మనకు తేడా ఏమిటి అంటే ఏకాగ్రత. ఏకాగ్రత వల్లనే వారు ఆ స్థితికి వచ్చారు. మనకు సరిపడినంత ఏకాగ్రత లేదు కాబట్టి మనం ఆస్థితికి చేరుకోలేదు. సత్యానుభవం పొందాలంటే మన మనస్సుకు ఏకాగ్రత, పవిత్రత ఉండాలి. ఏకాగ్రత ఉంటే నువ్వు తొందరగా విషయాన్ని

గ్రహించగలవు. ఇనుపపెట్టెలో ఉన్న డబ్బు తియ్యాలంటే నీకు తాళం చెవి ఉండాలి. అలాగే నీ హృదయంలో ఉన్న ఐశ్వర్యాన్ని పట్టుకోవాలి అంటే నీకు ఏకాగ్రత అనే తాళంచెవి ఉండాలి. అక్కడ ఇనుపపెట్టెలో డబ్బు ఉన్నా తాళంచెవి లేకపోతే ఏమీ లాభంలేదు, అలాగే నీ హృదయంలో ఐశ్వర్యం ఉన్నప్పటికీ ఏకాగ్రత లేకపోతే ఆ ఐశ్వర్యాన్ని నువ్వు పొందలేవు. అందుచేత ఏకాగ్రత చాలా ముఖ్యం. నీ హృదయంలో ఉన్న అంతర్యామే నీకు గురువుగా వస్తాడు. శరీరాలు మారినా నువ్వు ఎక్కడ ఉన్నావో చూసుకొంటాడు, సత్యానుభవం పొందే వరకు ఆ జన్మకాజన్మ నిన్ను వెంటాడుతూనే ఉంటాడు. అదే పులి నోట్లో పడ్డ మాంసపు ముక్క. రామకృష్ణుడు సాధన గురించి ఎక్కువగా చెప్పారు. భగవాన్ సాధన గురించి తక్కువ చెప్పారు. గమ్యం గురించి ఎక్కువ చెప్పారు. ఎందుచేతనంటే సాధన లేకుండానే ఆయన గమ్యాన్ని పొందారు.

భగవాన్ మరణానుభవంద్వారా మరణాన్ని జయించి అమృతానుభవం పొందారు, అంటే మృత్యుంజయుడు అయ్యాడు. భగవాన్ మధురైలో ఒక గదిలో పడుకొని ఉండగా మరణం వచ్చి ఆయన మీద పడింది. దేహం చనిపోయింది, దానిని స్మశానంకు తీసుకొని వెళ్ళి దహనం చేస్తారు. దేహం చనిపోయినప్పడు నేను చనిపోవాలి గదా. అయినా నేను ఉన్నాను ఏమిటి. దేహం మరణించినా నేను ఉన్నాను అన్నసంగతి ఆయనకు తెలుస్తోంది. మరణానుభవం ద్వారా ఉన్నది ఏదో ఉన్నట్లు ఆయనకు అనుభవంలోనికి వచ్చింది. మరణం లేని వస్తువుతో ఎప్పడయితే తాదాత్మ్యం వచ్చిందో అప్పడు ఆయన యిమ్మోర్టల్ అయ్యాడు. ఈ దేహం నాది, ఈ దేహమే నేను అనేవాడు దేహాన్ని ఖాళీచేసాక అప్పడు దేహం మరణిస్తుంది. మరణం అంటే జీవుడు, దేహం సెపరేట్ అవ్వటం. ఇక్కడ గ్రహించవలసింది ఏమిటి అంటే మనలో ఉన్న వాసనలు పూర్తిగా క్షయం అవ్వలేదు అనుకోండి తప్పనిసరిగా మరల శరీరం వచ్చేస్తుంది. ఎందుచేతనంటే మేటర్ లేకుండా వాసనలు ఎక్స్‌ప్రెస్ అవ్వలేవు అందుచేత ఎక్కడో ఒకచోట శరీరం వచ్చేస్తుంది. దేహం ఎక్కడ ఇవ్వాలి అనేది ఈశ్వరుడు నిర్ణయిస్తాడు. అందుచేత వాసనాక్షయం ముఖ్యం. ఒక్క చిన్నవాసన మిగిలిఉన్నా దేహం వచ్చేస్తుంది. నీలో ఏ వాసనలు ఉన్నాయో నీకంటే గురువుకు బాగా తెలుసు. గురువు చేసే పని ఏమిటి అంటే నీలో ఉన్న వాసనలను ఎప్పడు కక్కించాలి, ఎలా కక్కించాలి అనేది ఆయన చూసుకుంటాడు. ఇన్నర్‌సైడ్ ఆయన ఎక్కువగా పనిచేస్తూ ఉంటాడు. అది మీకు కనబడదు, వినబడదు. మీ మనస్సు అంతర్ముఖమైతే గురువు యొక్క అనుగ్రహం, ఆయన చేసే పని మీకు తెలుస్తుంది. మాయ ఎక్కడ ఉంది అంటే, మీకు ఏ తలంపు

వస్తోందో ఆ పది నిమిషాలు ఆ తలంపు ఒక్కటే నిజం అనిపిస్తుంది, మిగతాది ఏదీ నిజం కాదు అనిపిస్తుంది. తలంపులతో అంత ప్రమాదం. ప్రొజెక్టర్‌లో ఉన్న బొమ్మ తెరమీద పడితే కాని ఆ బొమ్మ మనకు కనబడదు. అలాగే మీ హృదయంలో ఉన్న తలంపులు, వాసనలు మీ మెదడులోనికి వస్తే కాని అవి ఉన్నట్లు మీకు తెలియవు. ఈ శరీరంతోకాని, పూర్వ శరీరాల్లోకాని మనం మాట్లాడిన మాటలు, చేసిన కర్మలు అన్నీ హృదయంలో స్టోర్ అయి ఉంటాయి. అహంభావనతో మనం కర్మ చేస్తే అది మనలను వెంటాడుతుంది. అదే ఆత్మభావనతో చేస్తే కర్మ నశిస్తుంది.

గురువు నీకు ఎంతవరకు సహకరిస్తాడు అంటే ఆ జీవుడు డెత్‌లెస్ స్పిరిట్‌తో తాదాత్మ్యం పొందేవరకు నిన్ను వెంటాడుతూనే ఉంటాడు. ఈ శరీరం చనిపోయినప్పుడు కుటుంబ సభ్యులతోటి, మిత్రులతోటి సంబంధం తెగిపోతుంది కాని ఒక్క గురువుతో ఉన్న సంబంధం మాత్రం తెగదు. సత్యానుభవం పొందేవరకు ఆయన నిన్ను వెంటాడుతూనే ఉంటాడు. గురువు అంటే ఆ శరీరం కాదు. రమణ భగవాన్ శరీరం ఉన్నప్పటికంటే ఇప్పుడు ప్రపంచంలో ఆయనకు ఎక్కువమంది భక్తులు ఉన్నారు. అంటే అక్కడ ఏది వర్క్ చేస్తోంది. డెత్‌లెస్ స్పిరిట్ అక్కడ వర్క్ చేస్తోంది, అది సైలెంట్‌గా పనిచేస్తోంది. మీరు బడాయి మాటలు వదిలేయండి. మనస్సును డెకరేట్ చేయటం వదిలేయండి. అప్పుడు మనస్సు వెళ్ళి గూటిలో పడిపోతుంది. అప్పుడు మీకు ధ్యానస్థితి వస్తుంది. మనస్సు హృదయగుహలో పడిపోయిన తరువాత దానికి ఫుడ్ సప్లయి ఆగిపోయి కొంతకాలానికి అది నశిస్తుంది. ఒకోసారి భగవాన్ ఎదురుగుండా ఉన్న మనుషులను చూసేవారుకాదు, వెనుక ఉన్న వారిని పలకరించేవారు. ఎదురుగా ఉన్న వారిని చూడడం మానేసి వెనుకఉన్న వారితో మాట్లాడారని మీకు కోపం వచ్చేస్తుంది. అప్పుడు మీ హృదయంలో ఉన్నది బయటకు వచ్చేస్తుంది. అది మీకు పోగొట్టటానికే అలా చేసేవారు. మీ హృదయంలో ఏ బలహీనత ఉందో అది మీకు తెలియకుండా బయటకు పోవటానికి వీలులేదు. అందుచేత మీ హృదయంలో ఉన్న బలహీనతను మీకు చూపించి తరువాత దానిని తొలగిస్తాడు. వాడు గురువు.

ఎవరిని గురువుగా తీసుకోమంటారు అని ఒకరు భగవాన్‌ని అడుతున్నారు. ఎవరి సమక్షంలో నీకు శాంతి కలుగుతుందో, ఎవరి ద్వారా అయితే నీ వైపుకు జ్ఞానం ప్రవహిస్తోందో ఆయనను గురువుగా తీసుకో. ఆయన అవతారపురుషుడా, కాదా అటువంటి గొడవలు అక్కరలేదు. ఆయన దగ్గరనుండి డైరెక్టుగా మనం ఏమి పొందుతున్నాము, అది ముఖ్యం. సరోజినినాయుడు తమ్ముడు హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ భగవాన్ దగ్గరకు వెళ్ళేవాడు.

ఆయన భగవాన్‌కు క్రూయల్ లవర్ అని పేరు పెట్టాడు. వీడు మనలను ప్రేమిస్తున్నాడు. ప్రేమ తియ్యగా ఉంటుంది కదా, కాని వీడి ప్రేమ ఇలా క్రూయల్‌గా ఉంది ఏమిటి? వీడు మనలను బంధిస్తున్నాడు. ఒకోసారి మనచేత అదీ, ఇదీ కక్కిస్తున్నాడు అంటే మన అలవాట్లను కక్కిస్తున్నాడు. ఒకవేళ అది మనకు యిష్టం లేకపోయినా మనకు ఏది మంచిదో అదే చేస్తున్నాడు. అప్పుడు మనకు పెయిన్ వస్తుంది కదా. ఆ పెయిన్ భరిస్తేనే కాని మనకు రీలైజేషన్ రాదేమో? అందుకే ఇవన్నీ చేస్తున్నాడు. వాడిమీద ఆప్యాయత పోగొట్టుకోవాలన్నా పోగొట్టుకోనివ్వడు. వాడికి మనకు సంబంధం ఏమిటి అనుకొన్నా హృదయగతంగా ఏదో అనుబంధం కనిపిస్తూ ఉంటుంది. అది మాటలతో చెప్పలేము. ఆయన లవర్ కాదని చెప్పటం లేదు. బట్ క్రూయల్ లవర్ అంటున్నాడు. కొంతమందిని ఆప్యాయతగా పలకరిస్తాడు, కొంతమందిని చూసి చూడనట్లుగా ఉంటాడు. మీ మనస్సులో ఏముందో మీకు తెలియటానికి అలా చేస్తూ ఉంటాడు. నీకు అశాంతిని తీసుకొని వచ్చే విషయాలు ఏమయినా ఉంటే అందులోనుండి మిమ్మల్ని విడిపించటానికి అలా బిహేవ్ చేస్తాడు.

భగవాన్ ఏమి చెపుతున్నారంటే మీకు ఎంత చదువు ఉన్నా, ఎంత ధనం ఉన్నా, మీకు కీర్తి ఉన్నా, మీకు బాహ్యమైన సంపదలు, శక్తులు ఎన్ని ఉన్నా గురువు యొక్క దయ లేకుండా మీకు రీలైజేషన్ రాదు. బాహ్యంగా మీకు ఏమున్నా గురువు యొక్క దయలేకుండా మీకు జ్ఞానం వచ్చే అవకాశం లేదు. మీ మనస్సు ఏమీ కల్పించుకోకుండా ఉంటే మీకు శాంతి, ఆనందం ఇవన్నీ సహజంగానే వస్తాయి. నీలో ఉన్న ఆత్మే నిజమైనగురువు. అది పరమసత్యం. అక్కడ శరీరం, మనస్సు, జాతి, దేశం ఇటువంటి హద్దులు లేవు. అది మాటలకు అందదు, తలంపులకు అందదు. మనిషిలో ఉన్న అవిద్య వలన జీవుడికి వాడిలో ఉన్న నిజం తెలియటం లేదు. నీ హృదయంలో ఉన్న నిజం నీకు తెలిసేవరకు నిజం కానిదానిని నిజం అనుకొంటూనే ఉంటావు. గురువు ఎలా ఉంటాడో చూడండి. పెరుమాళ్ళు భగవాన్‌కు కొంతకాలం సేవ చేసాడు. తరువాత ఆశ్రమంలో వాడికి పెత్తనం ఇవ్వలేదని భగవాన్ దుర్మార్గుడు అని అందరితో చెపుతూ ఉండేవాడు. వాడికి చనిపోయేరోజు దగ్గరకు వచ్చింది. నేను చనిపోయిన తరువాత నరకానికి వెళ్ళిపోతానేమో అని పెరుమాళ్ళుకు భయం వచ్చింది. భగవాన్ ఏమన్నారంటే ఓ పెరుమాళ్ళూ నువ్వు నిజంగా నరకానికి వెళితే, నరకంలో నాకు పనిలేకపోయినా నీకోసం నేను కూడా నరకానికి వస్తాను, నిన్ను విడిచిపెట్టను అన్నారు. వాడు గురువు. నువ్వు నాకు మంచి చెయ్యవచ్చు, చెడ్డా చేయవచ్చు. నీవు చేసిన మంచే నేను గుర్తు పెట్టుకొంటాను, కానీ చెడ్డ నాకు గుర్తు ఉండదు. నువ్వు నరకానికి వెళ్ళావని నిన్ను విడిచిపెట్టను, నీకోసం

నరకానికి వస్తాను అని భగవాన్ చెప్పారు. గురువు నిన్ను బాగు-చేయటానికి చూస్తాడు. గురువు తీర్పులు చెప్పడు. నిన్ను పవిత్రుడిని చేసి, నీ హృదయంలో ఉన్న నిజం నీకు అనుభవంలోనికి వచ్చేవరకు గురువు నిన్ను విడిచిపెట్టడు.

భగవాన్ దగ్గరకు ఒక సైంటిస్టు వచ్చాడు. వాడు నాస్తికుడు. ఆయన భగవాన్ దగ్గర ఒక గంట కూర్చొన్నాడు. ఇద్దరి మధ్యన మాటలు లేవు. భగవాన్ మౌనంగా ఉన్నారు, ఈయన మౌనంగా కూర్చొన్నాడు. ఒకరి వంక ఒకరు చూసుకొంటున్నారు. హృదయం హృదయంతో మాట్లాడేటప్పడు ఇంక మాటలు ఎందుకు? ఒక గంట కూర్చొని వెళ్ళిపోయాడు. వెళ్ళిపోతున్నాను అని ఈయన చెప్పలేదు. మీరు వెళ్ళిపోతున్నారా అని భగవాన్ అడగలేదు. తరువాత ఆయన అమెరికా లయన్స్‌క్లబ్‌లో మాట్లాడుతూ నేను సౌత్ఇండియాలో ఒక మహర్షిని చూసాను. ఆయన నాతో మాట్లాడలేదు, నేను ఆయనతో మాట్లాడలేదు. నేను నాస్తికుడిని. ఈ దేహం మరణించాక ఈ దేహంతో పాటు జీవితయాత్ర ముగిసిపోతుంది అని నమ్మేవాడిని. నేను ఆయన సమక్షంలో కూర్చొన్నప్పడు ఈ దేహంతో సంబంధం లేకుండా, ఇంద్రియాలతో మనస్సుతో సంబంధంలేకుండా, ఈ లోకం తోటి, దేవతలతోటి సంబంధం లేకుండా ఏదో ఒక నిజం ఉందని నా హృదయంలో స్ఫురించింది. ఈ దేహం మరణించినా, మరణం లేని వస్తువు ఒకటి నా హృదయంలో ఉంది అని తెలుస్తోంది. అది నాకు అనుభవంలోనికి రావటం లేదు అని కూడా తెలుస్తోంది. నాస్థికత్వం పోయింది. అంటే శరీరం మరణించిన వెంటనే జీవితం కూడా ముగిసిపోతుంది అని అనుకొనేవాడిని కాని శరీరం మరణించినా జీవితం కంటిన్యూ అవుతుందని అక్కడ నాకు అనుభవం అయ్యింది అని చెప్పాడు. దేహం మరణించినా, దానితో సంబంధం లేకుండా మరణంలేని నిజం ఒకటి నా హృదయంలో ఉంది అని నాకు తెలుస్తోంది. అది నాకు ఇంకా అనుభంలోనికి రాలేదు. దానికి టైము పట్టవచ్చు. అందుచేత భగవాన్ ఏమన్నారంటే నువ్వు ఎన్ని శాస్త్రాలు చదివినా, ఎన్ని సాధనలు చేసినా ఒక జ్ఞాని యొక్క టచ్, జ్ఞాని యొక్క చూపు, జ్ఞాని యొక్క మాటతో అవి సమానం కాదు. నువ్వు శాస్త్రాలు చదవవచ్చు, కాని జ్ఞాని యొక్క చూపు అంత బలీయమైనది. చలంగారు నాస్థికుడు. దేవుడు లేడని పుస్తకాలు వ్రాసారు. మేము అరుణాచలం వెళుతున్నాము మీరు కూడా రండి అని దీక్షితులు గారు చలంగారిని అడిగారు. నాకు భగవాన్ గొడవలు అక్కరలేదు అన్నారు. పోనీ సైట్‌సీయింగ్‌కు రావచ్చును కదా అంటే వస్తాను కాని నమస్కారాలు పెట్టను అని చెప్పారు. ఇద్దరు కలిసి అరుణాచలం వెళ్ళారు. ఒకరోజు భగవాన్ ఉదయం కొండమీద నుండి దిగి వస్తున్నారు. ఈరోజు మనం

వెళ్ళిపోతున్నాము కదా నేను భగవాన్ దగ్గరకు వెళ్ళి సెలవు పుచ్చుకొని వచ్చేస్తాను అని దీక్షితులుగారు చలంగారితో అన్నారు. నేనుమటుకు వెళ్ళి వస్తాను ఇటువంటి మర్యాద మాటలు ఏమీ మాట్లాడను అన్నారు చలంగారు. భగవాన్ కొండ దిగి వస్తూ ఉంటే దీక్షితులు గారు టుడే అయామ్ గోయింగ్ ఎవే అన్నారు. భగవాన్ అలవాటు ఏమిటి అంటే ఉన్న వాళ్ళను వెళ్ళిపోమని చెప్పరు, వెళ్ళిపోయేవాళ్ళను ఉండమని అనరు. సరిసరి అని నెమ్మదిగా నడిచి వెళ్ళిపోతున్నారు. చలంగారు వెనకాలే వెళ్ళారు. సడన్‌గా ఆయన నోటినుండి ఏమని వచ్చింది అంటే భగవాన్ టుడే అయామ్ ఆల్‌సో గోయింగ్ ఎవే అన్నారు చలంగారు. భగవాన్ శరీరం తిప్పి చలంగారి ముఖంలోకి చూసారు, ఏమీ మాట్లాడలేదు. ఒన్ లుక్ ఈజ్ ఎనఫ్. ఆ చూసేది ఫాల్స్ ఐ కాదు, అక్కడ ఉన్నది జ్ఞానమే. చలంగారి హృదయంలో మేల్కొలుపు వచ్చింది. చలంగారి హృదయంలో ఉన్నది కూడా అదే కదా!

భగవాన్ శరీరం అంతా కేన్సర్ పాకిపోయింది. ఇంక భగవాన్ శరీరం పోతుంది. అక్కడ ఉన్న భక్తులు భగవాన్‌తో ఏమన్నారు అంటే మీరు వెళ్ళిపోతున్నారు, మేము ఉండి పోతున్నాము అంటే భగవాన్ ఒకమాట చెప్పారు. ఇది వరకు ఏమీ సంబంధం లేకుండానే మనం ఇక్కడ కలుసుకొన్నామా? ఈ సంబంధం మనల్ని మరొకచోట కలపదా. ఇప్పుడు మనం ఎందుకు కలుసుకొన్నాము పూర్వజన్మలో ఏమీ అనుబంధం లేకుండానే ఇక్కడ కలుసుకొన్నామా? ఈ సంబంధమే మనలను మరొకచోట కలుపుతుంది. ఇంక విడిపోవటం అంటూ ఏమీ లేదు. మీరు వెళ్ళిపోతున్నారు, ఇంక మమ్మల్ని ఎవరు అనుగ్రహిస్తారు అంటే నీలో ఉన్న నిజమైన ఆత్మే గురువు అంతేకాని ఈ శరీరం కాదు. ఈ శరీరం ఉంటే మటుకు ఇదా మిమ్మల్ని అనుగ్రహించేది. దీనికి అనుగ్రహించే శక్తి లేదు. ఏదైతే మిమ్మల్ని అనుగ్రహిస్తోందో దానికి చావులేదు. భగవాన్ చెప్పిన టెక్నిక్ చూడండి. అద్దంలో మన ముఖం చూసుకొంటే ప్రతిబింబం కనపిస్తుంది. అది నీ ప్రతిబింబమే కాని నువ్వు కాదు. అద్దం పగిలిపోతే ఇంక ప్రతిబింబం కనబడదు. నీ లోపలఉన్న సత్యమే జీవుడిగా కనిపిస్తోంది. దానికి మాయ కారణం. అద్ధం పగిలిపోతే ప్రతిబింబం ఎలా కనబడదో అలాగే మాయ తొలగిపోతే ఇంక జీవుడు లేడు. అప్పుడు లోపలఉన్న సత్యం నీకు అనుభవంలోనికి వస్తుంది. మన శరీరాలు అన్నీ నీడలే. మనం నేను, నేను అంటున్నాము కదా, నీలో ఉన్న ట్రూత్‌కి ఈ నేను రిఫ్లక్షన్. ఈ నేను నిజం కాకపోయినా, ఇదే నిజం అని మనం అనుకొంటున్నాము. అందుచేత దానిని మనం డౌట్ చేయటం లేదు. బంధువులు, స్నేహితులు, ధనం, కీర్తి, చదువులు, ఇతర లోకాలు అన్నీ ఈ ఫాల్స్ ఐ కే కావాలి. ఆ నేను ఎంత నిజమో ఈ లోకాలు

కూడా అంతే నిజం. దేవుడు ఉన్నాడా అని భగవాన్‌ను అడిగితే నువ్వు ఉన్నావా అన్నారు. నేను ఉన్నాను అని చెప్పాడు. మరి నువ్వు ఉంటే వాడు లేకుండా ఎక్కడికి పోతాడు. నువ్వు మాట్లాడే మాటలకు, నువ్వు చేసే కర్మలకు నువ్వే సమాధానం చెప్పాలి. నీ చేత ఆన్సర్ చెప్పించడానికే ఆయన ఉన్నాడు. మాకు దేవుడు కనిపించాడు అంటే అది మానసిక దృశ్యం మాత్రమే. నీ మనస్సు ఎంత నిజమో ఆ మనస్సుకు కనిపించే దేవుడు కూడా అంతే నిజం. దేవుడికి రూపం ఉందా అని అడిగితే గాఢనిద్రలో ఉన్నప్పుడు ఈ రూపం నాది అని మీరు అనుకొంటున్నారా? లేదు. మరి మీకు రూపం లేనప్పుడు వాడికి రూపం ఎలా ఉంది. అంటే ఈ రూపాలు అన్నీ కల్పితాలు. ఇవన్నీ మనకు ఉపాసన కోసం ఏర్పాటు చేసారు. హిందూమతంలో టీచింగ్ తగ్గిపోయింది. సబ్జెక్టు విసుగులేకుండా వినగా, వినగా అప్పుడు మీకు తెలుసుకోవాలనే కాంక్ష కలుగుతుంది. జ్ఞానం కావాలి అంటే దానిని తెలుసుకోవాలనే కాంక్ష మనకు ఉండాలి.

ఈశ్వర నింద ఉన్నచోట మీరు ఉండకండి. ఎవరయితే ఈశ్వరుడిని నిందిస్తున్నారో వారితో మీరు స్నేహాలు చేయవద్దు. ఈశ్వరనింద పనికిరాదు. లౌకికులతో స్నేహాలు వద్దు. దానివలన మీ మనస్సు పొల్యూట్ అవుతుంది. ఈశ్వరుడు లేడు అని బతకటం కంటే ఉన్నాడనే బతకండి. దేరీజ్ ఈశ్వర. నేను, నేను అని చెప్పే జీవుడు అబద్ధం, ఈశ్వరుడు నిజం. అందుచేత మీరు ఈశ్వరుడు లేడు అని బతకకండి, ఉన్నాడనే బతకండి. లేడని బతుకుతారు అనుకో తీరా ఉంటే ప్రమాదంలో పడతారు.

**"నీవు నేను అణగ నిత్య ఆనందమయముగ**
**నిలుచుస్థితి కరుణింపు అరుణాచలా"**

నేను అణిగిపోతాను, నాతో పాటు నువ్వు కూడా అణిగిపో అంటున్నాడు అరుణాచలేశ్వరుడితో. ఇద్దరం అణిగిపోతేగాని హృదయంలో ఉన్న ఆనందం సహస్రారానికి అందదు.

**"మోహము త్రిప్పి నీ మోహమొనర్చి నా**
**మోహము తీరదా అరుణాచలా"**

నువ్వంటే నేను యిష్టపడుతున్నాను. నీ మీద ఉన్న యిష్టంవలన నాకు లోకంలో ఉన్న యిష్టాలు అన్నీ పోయాయి. యిప్పడు నువ్వంటే ఇష్టంగా ఉంది. మరి నీ మీద ఉన్నయిష్టం పోకుండా హృదయంలో ఉన్న సత్యాన్ని ఎలాపొందుతాను. అంటే ఫైనల్ స్టేట్‌ను ఎలా పొందుతాను. నీమీద ఉన్న యిష్టం పోవటానికి సాధన చేస్తున్నాను కాని ఫెయిల్ అవుతున్నాను. నీమీద ఉన్న యిష్టం పోవటంలేదు, ఇది కూడా బంధమే. అందుచేత నీ

మీద నాకు ఉన్న యిష్టాన్ని నువ్వే పోగొట్టవయ్యా అరుణాచలేశ్వరా అంటున్నారు.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 12-12-2016, జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

ఈ రోజు అరుణాచల దీపోత్సవం. ఆచార్యులవారు దేశపర్యటన చేసినప్పడు అరుణాచలం వచ్చి గౌతమఆశ్రమంలో కొన్ని రోజులు ఉన్నారు. అరుణాచలం అనే పేరు సంస్కృతనామము. అది స్కాంధపురాణంలో, శివపురాణంలో ఉన్న పేరు. అణ్ణామలై అనేది తమిళపేరు. అణ్ణామలై అంటే అందని కొండ. అరుణ అంటే ఎర్రటి, అచలం అంటే కదలిక లేనిది. అరుణాచలం అంటే ఎర్రటికొండ. ఆచార్యులవారు ఏమని చెప్పారంటే పార్వతీదేవి కంచిలో తపస్సు చేసింది. అరుణాచలం వచ్చి అరుణ అంటే పార్వతి, అచలం అంటే చలనం లేని ఈ కొండలో ఇక్కడ ఐక్యమయ్యింంది. అంటే పార్వతీదేవి పరమేశ్వరుడిలో ఐక్యమయిన ప్రదేశం ఈ కొండ. అంటే ఒక్క శివుడే కాదు, పార్వతీ ఇద్దరూ కలిసి ఉన్న కొండ. అందుచేత దీనికి అరుణాచలం అని పేరు వచ్చింది అని ఆచార్యులవారు చెప్పారు. మనం గిరిప్రదక్షిణ చేసేటప్పడు అరుణాచలేశ్వరుని గుడినుండి ఆడిఅణ్ణామలై వరకు శివుని భాగం, మరల ఆడిఅణ్ణామలై నుండి అరుణాచలేశ్వరుని గుడి వరకూ పార్వతి భాగం. అంటే కొండను తిరిగి వచ్చేటప్పటికి పార్వతీ పరమేశ్వరులిద్దరికీ ప్రదక్షిణ చేసినట్లు అవుతుంది. మీరు ఎప్పడూ అయ్య గురించే చెపుతారు, కాని అమ్మ గురించి చెప్పరు ఏమిటని ఒకసారి భగవాన్‌ను అడిగారు. భగవాన్ ఏమన్నారంటే వాళ్ళిద్దరూ వేరు కాదు. మన కంటికి అలా వేరుగా ఉన్నట్లు కనిపిస్తున్నారు కాని ఇద్దరూ ఒక్కటే, అక్కడ సెపరేట్‌నెస్ ఏమీ లేదు. నేను శివుడి గురించి చెప్పే ప్రతీ మాటా పార్వతీదేవికి వర్తిస్తుంది. నేను పార్వతీదేవి గురించి ఏదయినా చెపితే అది శివుడికి కూడా వర్తిస్తుంది. నిప్పలోనుండి వేడిని విడదీయగలమా? అలాగే ఈశ్వరుడి నుండి అమ్మవారిని విడదీయలేము అని చెప్పారు. అరుణాచలం గురించి ఎక్కువ తెలుసుకోవాలి అంటే స్కాంధపురాణం, శివపురాణం చదవండి.

భగవాన్ మాటలు అవగాహన కావటానికి కొంచెం బుద్ధి సూక్ష్మత అవసరం. హిందూమతంలో ఎక్కువగా పూజలకు, యజ్ఞాలకు, యాగాలకు అలవాటు పడిపోయారు. సబ్జక్టు శ్రవణం చేయటం తగ్గిపోయింది. సబ్జక్టు శ్రవణం చేసే కొలదీ బుద్ధిసూక్ష్మత పెరుగుతుంది. ఆలోచించుకోవటానికే భగవంతుడు మనకు బుద్ధిని ఇచ్చాడు. మనం ఏదయినా ఒక మాట మాట్లాడితే, ఏదైనా ఒక పని చేస్తే దాని పరిణామం ఎలా ఉంటుంది అని మనం ఆలోచించుకోవాలి. అక్షరమణమాల అంటే మనం పెళ్ళికి పుష్పాలతో